TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU






ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 2 సంచిక : 14 సోమవారం 16 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in

### రాహుల్‌పై కేంద్ర మంత్రి

## టెర్రరిస్టు వ్యాఖ్యలు

### - కాంగ్రెస్ ఫైర్



న్యూఢిల్లీ, **తెలంగాణ ముచ్చట్లు :** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌ను 'నెంబర్ వన్ టెర్రరిస్ట్'గా పేర్కొన్నారు. సిక్కు వర్గాలను ఉద్దేశించి అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ, రాహుల్ గాంధీ అసలు భారతీయుడే కాదని అన్నారు."రాహుల్ గాంధీ ఇండియన్ కాదు. ఆయన ఎక్కువ సమయం బయటే గడిపారు. ఆయనకు ఈ దేశంపై ఏమాత్రం ప్రేమ లేదు. అందువల్లే విదేశాలకు వెళ్లినప్పుడల్లా భారతదేశాన్ని వక్రీకరించి మాట్లాడుతుంటారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలను మోస్ట్ వాటెండ్ పీపుల్, వేర్పాటువాదులు, బాంబులు-తుపాకులు-బుల్లెట్ల తయారీ నిపుణులు మాత్రమే అభినందిస్తుంటారు. వాళ్లు కూడా రాహుల్ మాట్లాడినట్టే మాట్లాడతారు. అలాంటి వ్యక్తులు రాహుల్‌కు మద్దతు తెలుపుతున్నారంటే దేశంలో నెంబర్ వన్ టెర్రరిస్టు ఆయనే అవుతారు" అని బిట్టూ విమర్శించారు.

**దేశానికి అతిపెద్ద శత్రువు**

విమానాలు, రైళ్లు, రోడ్డు పేల్చేసేందుకు కుట్రలు పన్నే ఈ దేశ శత్రువులే రాహుల్ గాంధీకి మద్దతిస్తుంటారని బిట్టూ విమర్శించారు. దేశానికి అతిపెద్ద శత్రువును వట్టుకునేందుకు

2లో

### సీఎం రాజీనామాకు

## 48 గంటలు ఎందుకంటే

### - అతిషి వెల్లడి



న్యూఢిల్లీ, **తెలంగాణ ముచ్చట్లు :** మరో రెండు రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్టు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రకటన రాజకీయ వర్గాల్లో సంచలనమైంది. 48 గంటల గడువు వెనుక సీఎం ఉద్దేశం ఏమై ఉండవచ్చనే చర్చ కూడా బలంగా జరుగుతోంది. ఎట్టకేలకు 'ఆప్' మంత్రి అతిషి సింగ్ ఆ కారణాన్ని వెల్లడించారు. ఆదివారం కావడం, రేపు ఈద్-ఇ-మిలాద్ కారణంగా సెలవు ఉండటంతో మంగళవారమే వర్కింగ్ డే అవుతుందని అన్నారు. ఆ కారణంగానే రెండు రోజులు సమయం తీసుకున్నారని అతిషి తెలిపారు.దాదాపు ఆరు నెలల తర్వాత బెయిలుపై బయటకు వచ్చిన కేజ్రీవాల్ ఆదివారంనాడు జరిపిన పార్టీ సమావేశంలో తన రాజీనామాపై కీలక ప్రకటన చేశారు. రెండు రోజుల తర్వాత సీఎం పదవికి తాను రాజీనామా చేస్తున్నానని, మళ్లీ ప్రజలు తీర్పు ఇచ్చేవరకూ ఆ కుర్చీలో కూర్చోనని చెప్పారు. న్యాయస్థానంలో న్యాయం జరిగిందని, ఇప్పుడు ప్రజాకోర్టు నుంచి న్యాయం కావాలని అన్నారు. ప్రజల ముందుకే వెళ్తానని చెప్పారు. నవంబర్‌లో జరగనున్న మహారాష్ట్ర ఎన్నికలతో పాటే ఢిల్లీకి కూడా ఎన్నికలు నిర్వహించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు.

**అసెంబ్లీ రద్దుకు బీజేపీ డిమాండ్**

ఢిల్లీ సీఎం రాజీనామా ప్రకటనపై బీజేపీ విమర్శలు గుప్పించింది. అసెంబ్లీని రద్దుకు ఆప్ సర్కార్ సిఫారసు చేసి తాజా ఎన్నికలను కోరాలని డిమాండ్ చేసింది. ఇప్పుడే రాజీనామా చేయాల్సిన అనివార్యత ఎందుకు వచ్చిందో చెప్పాలని బీజేపీ ప్రతినిధి సుధాన్షు త్రివేది ప్రశ్నించారు. రాజకీయాల్లో సరికొత్త దిగజారుడును తాము చూస్తున్నామని విమర్శించారు. సీఎం కార్యాలయానికి వెళ్లొందంటూ సుప్రీంకోర్టు ఒక సీఎంను ఆదేశించించడం ఇదే మొదటిసారని అన్నారు.



### సీఎం కావాలనే

## డ్రీమ్ ఎప్పుడూ లేదు

ముంబై, **తెలంగాణ ముచ్చట్లు :** మహారాష్ట్రకు మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే డ్రీమ్ తనకు లేదని, ప్రజా సేవకు తాను కట్టుబడి ఉంటానని శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే పునరుద్ఘాటించారు. కోపర్‌గావ్‌లో అదివారంనాడు జరిగిన ఒక కార్యక్రమంలో

2లో

### గంజాయిపై

## ఉక్కుపాదం మోపుతాం

### - ఏసీపీ పెంటారావు



విశాఖపట్నం, **తెలంగాణ ముచ్చట్లు :** విశాఖ సీపీ ఆదేశాలతో గంజాయిపై ఉక్కుపాదం మోపుతామని నార్త్ దిశా ఏసీపీ సీ.హెచ్ పెంటారావు అన్నారు. పీఎం పాలెంలో ఏసీపీ సీ.హెచ్ పెంటారావు మీడియా సమావేశం నిర్వహించారు. ఓ చీటింగ్ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు

2లో

## మాట తప్పిన సన్నాసివి నువ్వు కాదా?

### సీఎం రేవంత్‌పై హరీశ్ రావు పంచ్‌లు




హైదరాబాద్, **తెలంగాణ ముచ్చట్లు :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. 'దూలం లెక్క పెరిగిన ఓ సన్నాసి రైతు రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తానని నాకు సవాల్ విసిరాడు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హరీశ్ కౌంటర్ ఇచ్చారు. "నా ఎత్తు మీద ఎందుకు అసూయా?. నువ్వు లిల్లి పుట్ అంత ఉన్నవ్ అనలేనా?" అంటూ హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు.'రేవంత్ రెడ్డి మాటలు మోరీల కంపును మించాయి. బూతులు మాట్లాడి గౌరవం ఇవ్వాలంటే ఎలా ఇస్తారు. ఈ రోజు నా మీద ఇష్టానుసారం మాట్లాడారు. నాకు మాట్లాడం రాదా? కానీ సంస్కారం అడ్డ వస్తోంది. నీ బుద్ధి, చరిత్ర, ఆలోచన అంతా కురచ. నువు వెంపలి చెట్టు అంత పెరిగావ్? నా అంత ఎత్తుకు నువ్వు పెరగలేవు. నా ఎత్తు గురించి ఆలోచన ఆపి రైతుల గురించి ఆలోచించు. రుణమాఫీ ఎక్కడ అయింది. చిల్లర మాటలు ఎందుకు. నీ కొండారెడ్డి పల్లి వెళ్లి ఆడుగుదాం పా? రుణమాఫీ అయిందో?. మాట తప్పిన సన్నాసివి నువ్వు కాదా?" అంటూ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. రుణమాఫీ కానీ రైతుల వివరాలు తానే పంపిస్తానని, మాఫీ చేయాలని హరీశ్ రావు అన్నారు. "అన్ని రకాల వడ్లకు

2లో



### నేను సీనియర్‌ని,


## సీఎం పదవి అడుగుతా..

చండీగఢ్,**తెలంగాణ ముచ్చట్లు :** హర్యానా అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అనిల్ విజ్ ముఖ్యమంత్రి పదవిపై ఆదివారంనాడు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పదవి కావాలని అడుగుతానని చెప్పారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా

2లో

### అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడో

## హింట్ ఇచ్చిన సీఎం




ముంబై, **తెలంగాణ ముచ్చట్లు :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సూచనప్రాయంగా తెలిపారు. నవంబర్ రెండో వారంలో ఉండే అవకాశాలున్నాయని చెప్పారు. రెండు విడతలుగా ఎన్నికలు ఉండవచ్చని అన్నారు. మహాయుతి కూటమి మధ్య సీట్ల షేరింగ్ అనేది ప్రతిభ, గుడ్ స్ట్రైక్ రేట్ ఆధారంగానే ఉంటుందని తెలిపారు. ముంబైలోని అధికార 'వర్ష' నివాసంలో మీడియాతో ఆయన

2లో

### కోహ్లీ పేరు ప్రస్తావించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన

## ఆర్జేడీ నాయకుడు తేజశ్వి యాదవ్



బీహార్, **తెలంగాణ ముచ్చట్లు :** బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆర్జేడీ నాయకుడు తేజశ్వి యాదవ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. తన క్రికెట్ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్న ఆయన.. టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఒకప్పుడు తన కెప్టెన్సీలో ఆడాడని చెప్పారు. దేశవాళీ క్రికెట్ ఆడుతున్నప్పుడు స్టార్ ప్లేయర్‌గా గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ తనను పూర్తిగా మరచిపోవడం పట్ల తేజశ్వి యాదవ్ విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుత భారత క్రికెట్ జట్టులోని చాలా మంది ఆటగాళ్లు తన బ్యాచ్‌మేట్స్ అని కూడా ఆయన వివరించారు.'నేను క్రికెటర్‌ని. ఆ విషయం గురించి ఎవరూ మాట్లాడరు. విరాట్ కోహ్లీ నా కెప్టెన్సీలో ఆడాడు. దాని గురించి ఎవరైనా మాట్లాడారా?. ఎందుకు అలా చేయరు?. ఒక ప్రొఫెషనల్‌గా నేను బాగా క్రికెట్ ఆడాను. చాలా మంది టీమ్ ఇండియా ఆటగాళ్లు నా బ్యాచ్‌మేట్స్. రెండు లిగమెంట్లు ఫ్రాక్చర్ అవడంతో క్రికెట్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది" అని జీ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా

2లో

### ఖైరతాబాద్ ఐమాక్స్ మార్గంలో

## తొక్కిసలాట



హైదరాబాద్, **తెలంగాణ ముచ్చట్లు :** తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా గణేశ్ నిమజ్జనాల శోభాయాత్రలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఇక భాగ్యనగరం హైదరాబాద్ మరింత జోరుగా నిమజ్జన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. నిమజ్జన పాయింట్ల వద్దకు విగ్రహాలను భక్తులు పెద్ద సంఖ్యలో తరలిస్తున్నాయి. కాగా ఖైరతాబాద్‌లోని భారీ గణనాథుడిని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఖైరతాబాద్ ఐమాక్స్

2లో

# సంపాదకీయం

## ఈ ఇండియన్ సన్ కి 21వ బర్త్ డే... బ్యాడ్ న్యూస్ చెప్పిన యూఎస్!

చిన్నతనంలోనే తల్లితండ్రులతో అమెరికాకు వెళ్లిన వారు అక్కడే పెరిగి, అక్కడే చదువుకున్నారు. ఈ క్రమంలో వీరిలో 21 ఏళ్లు నిండిన వారికి కొత్త టెన్షన్ మొదలైంది. ఈ క్రమంలో... వీరందరినీ దేశాన్ని వదిలి వెళ్లిపోండని అంటుంది అమెరికా ప్రభుత్వం. తాజాగా 21వ బర్త్ డే జరుపుకుంటున్న ఓ భారతీయుడి కుమారుడికి ఇప్పుడు బ్యాడ్ టైం అని అంటున్నారు! అవును... చిన్నప్పుడే తల్లితండ్రులతో కలిసి అమెరికాకు వెళ్లి డిపెండెంట్ వీసాతో ఉన్న పిల్లల్లో 21 ఏళ్లు నిండిన వారికి ఆ దేశం నుంచి షాకులు తగులుతున్నాయి. పేరెంట్స్ పై ఆధారపడిన బిడ్డగా హెచ్-4 వీసాపై ఉన్న వారికి హెచ్-1బీ వీసా ఉన్న అతడి తల్లితండ్రులు గ్రీన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే.. అది ఇంకా పెండింగులోనే ఉంది. ఈ లోపు పిల్లలకు 21ఏళ్లు నిండడంతో షాక్ తగులుతుంది. తాజాగా... ఓ భారతీయ కుటుంబానికి ఈ షాక్ తగిలింది. వీరి అనుభవం ప్రస్తుతం ఈ సమస్యను ఎదుర్కొంటున్న అనేక కుటుంబాల పరిస్థితికి అద్దం పడుతుంది. ఈ క్రమంలో తాజాగా తన తండ్రికి నవంబర్ లో హెచ్-1బీ పొడిగింపు వచ్చే సమయానికి కొడుకు వయసు 21 సంవత్సరాలు కాబట్టి.. దీంతో ఇకపై ఆ కుమారుడు డిపెండెంట్ గా పరిగణించబడడం లేదు. దీంతో... అతడు త్వరలో యూఎస్ లో ఉండే చట్టపరమైన అర్హతను కోల్పోనున్నాడు. అతడి పేరెంట్స్ కి గ్రీన్ కార్డ్ వచ్చేసి ఉంటే ఈ సమస్య ఉండేది కాదు. అది రాకపోయినా.. ఇప్పటికీ పెండింగ్ లో ఉన్నా.. ఈ లోపే 21 ఏళ్లు నిండటంతో ఇప్పుడు అమెరికా వదిలి వెళ్లాల్సిన పరిస్థితి అన్నమాట. కాగా... ఉద్యోగాల మీద అమెరికాకు వెళ్లే పేరెంట్స్ వెంట పిల్లల్ని అనుమతిస్తారు కానీ.. వారికి 21 ఏళ్లు నిండేలోపు పేరెంట్స్ కి గ్రీన్ కార్డు వస్తే వారికి శాశ్వత నివాసం దొరికినట్లే. అలాకాని పక్షంలో ఈ సమస్య ఎదురవుతుంది. పిల్లలకు ఉన్న డిపెండెంట్ వీసా రద్దవుతుంది. ఫలితంగా యూఎస్ ని పంపించేస్తారు.

## కూటమి ప్రభుత్వంపై వైఎస్ షర్మిల ఫైర్.. ఏమన్నారంటే?



**విజయవాడ, తెలంగాణ ముచ్చట్లు :** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో కొత్త వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేసి వైద్య విద్యను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టాలని చూస్తున్నారా అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికే అందని ద్రాక్షలా వైద్య విద్య మారిందని, పేద విద్యార్థులకు మరింత దూరం చేసే ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా? అని ఆమె అడిగారు.‘ గుజరాత్ పీపీపీ విధానంపై ఎందుకు అధ్యాయనం చేయాలని అనుకున్నారు?. జరుగుతున్న ప్రచారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వెంటనే నోరు విప్పాలి. ప్రైవేటీకరణపై సమాధానం చెప్పాలి. కూటమి సర్కార్‌లో భాగస్వామ్య పక్షంగా ఉండి ఈ ఏడాది పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పాడేరులలో 5 కొత్త కాలేజీలలో వసతులను కల్పించలేమని, నిర్వహించడం సాధ్యపడదని, అదనపు సీట్లు కూడా అవసరం లేదని మెడికల్ బోర్డుకి లేఖ రాయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది” అని షర్మిల అన్నారు. ప్రభుత్వ రంగంలో అదనపు సీట్లు వస్తుంటే ఏ రాష్ట్రమైనా వద్దనుకుకుంటుందా?, ఇది కూటమి సర్కారుకు సిగ్గుచేటు అని షర్మిల విమర్శించారు. “కొత్తగా 750 సీట్లు సమకూరకపోవడం మీ నిర్లక్ష్యం ఫలితమే. లక్షలు పోసి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్న పిల్లల భవిష్యత్‌ను అగమ్య గోచరంగా మార్చారు. విద్యార్థుల ఆశలను నీరు గార్చారు. మెడికల్ సీట్ల కోసం పక్క రాష్ట్రాల బాట పట్టేలా చేస్తున్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ విధానం పెట్టి వైసీపీ సర్కార్ మెడికల్ సీట్లను అమ్ముకుంటే ఆ విధానాన్ని రద్దు చేస్తామని మాట ఇచ్చిన కూటమి సర్కార్.. ఇప్పుడు అదే విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి. కొత్త మెడికల్ కాలేజీల్లో వసతులను కల్పించి ఈ ఏడాది నుంచే వాటిని ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది” అని షర్మిల విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆమె స్పందించారు.

## రాజధానిలో ల్యాండ్ పూలింగ్ కోసం రంగంలోకి దిగిన మంత్రి నారాయణ



**అమరావతి, తెలంగాణ ముచ్చట్లు :** రాజధానిలో ల్యాండ్ పూలింగ్ కోసం మంత్రి నారాయణ రంగంలోకి దిగారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇచ్చే రైతుల ఇళ్లకు ఆదివారం మంత్రి వెళ్లారు. మంత్రి నారాయణ చొరవతో భూములిచ్చేందుకు రైతులు ముందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... ఎర్రబాలెంలో 11 మంది రైతుల నుంచి 12.27 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ ద్వారా స్వీకరించినట్లు తెలిపారు. ఎవరైనా భూములు ఇవ్వాలనుకుంటే వారి ఇళ్లకే వెళ్లి తీసుకుంటామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.ల్యాండ్ పూలింగ్ ద్వారా ముందుగా భూములు ఇచ్చే రైతులకు ప్రభుత్వం దగ్గర అందుబాటులో ఉన్న భూముల్లో ప్లాట్‌ల కేటాయింపులు చేపట్టినట్లు వివరించారు. భూములిచ్చిన మరుసటి రోజే ప్లాట్ ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. గతంలో రాజధానికి భూములు ఇవ్వని రైతులు నేడు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడానికి సిద్ధపడ్డారని మంత్రి నారాయణ వెల్లడించారు. భూములు ఇచ్చే రైతుల ఇంటికి నేరుగా తానే వస్తానని చెప్పారు. గతంలో భూములు ఇచ్చిన రైతులకు లాటరీ పద్ధతిలో ఫ్లాట్లు ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు కొంత మేర భూములు మాత్రమే అవసరమని అన్నారు. కాబట్టి ఇప్పుడు భూములు ఇచ్చే రైతులకు ఓపెన్ ఆఫర్ ఇస్తున్నామని మంత్రి నారాయణ ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం దగ్గర ఎక్కడ భూమి ఉందో...అక్కడ వారు కోరుకున్న ప్లాట్లు ఇస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను అపహస్యం చేసిందని మంత్రి నారాయణ విమర్శించారు.

## వైఎస్ భారతి అరెస్ట్ తప్పదా

ఏపీ మాజీ సీఎం వైఎస్ భారతిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేస్తారంటూ పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి భారతిని విచారించే అవకాశం ఉందంటూ గతంలోనే విస్తృతంగా ప్రచారం జరిగింది. కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటం.. భారతి భర్త జగన్ సీఎం హోదాలో ఉండటంతో సీబీఐ అధికారుల ప్రయత్నాలను జగన్ తన అధికారాన్ని ఉపయోగించి తిప్పికొట్టారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు మళ్లీ సీబీఐ అధికారులు భారతిని విచారించే అవకాశం ఉందని, అవసరమైతే అరెస్ట్ చేస్తారనే చర్చ జరుగుతోంది.ఎంపీ టికెట్ విషయంలో వివేకానందరెడ్డికి, అవినాష్ రెడ్డికి మధ్య విబేధాలు రాగా.. భారతి ఎంపీ టికెట్‌ను అవినాష్ రెడ్డికి ఇవ్వాలని ఒత్తిడి చేయగా.. వివేకానందరెడ్డి ఉండగా ఎంపీ టికెట్ ఇవ్వడం కుదరదని జగన్ చెప్పడంతోనే.. హత్యకు ప్లాన్ చేశారనే ఆరోపణలు వినిపించాయి. ఈ క్రమంలో వివేకానందరెడ్డి హత్య కేసు విషయంలో భారతిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## కోహ్లీ పేరు ప్రస్తావించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన ఆర్జేడీ నాయకుడు తేజశ్వి యాదవ్

తేజశ్వి యాదవ్ చేసిన ఈ ప్రకటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై క్రికెట్ అభిమానులు విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.కాగా తేజస్వి యాదవ్ క్రికెట్ కెరీర్ పరంగా చూస్తే 1 ఫస్ట్ క్లాస్, 2 లిస్ట్-ఏ, 4 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. దేశవాళీ క్రికెట్‌లో ర?ండ్ జట్టుకు అతడు ప్రాతినిధ్యం వహించాడు. నవంబర్ 2009లో విదర్భ జట్టుపై మ్యాచ్‌లో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. రెండు లిస్ట్ ఏ మ్యాచ్‌ల విషయానికి వస్తే ఫిబ్రవరి 2010లో త్రిపురపై, ఒడిశా జట్లపై ఆడాడు. ఇక నాలుగు టీ20 మ్యాచ్‌లు ధన్‌బాద్‌లో ఒడిశా, అసోం, బెంగాల్, త్రిపుర జట్లపై ఆడాడు. ఐపీఎల్ విషయానికి వస్తే 2008 సీజన్‌లో తేజస్విని ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్) కొనుగోలు చేసుకుంది. అయితే ఈ విషయం పెద్ద ఎవరికీ తెలియదు. అయితే 2008 నుంచి 2012 వరకు బెంచ్‌కే పరిమితమయ్యాయి. ఒక్క ఆట కూడా ఆడకపోవడం గమనార్హం.

## నేను సీనియర్‌ని, సీఎం పదవి అడుగుతా..

ఎన్నికైన రికార్డు అనిల్ విజ్‌కు ఉంది. ప్రస్తుతం ఏడోసారి ఆయన ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అయితే ఈసారి బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా నయబ్ సింగ్ సైని హర్యానా ఎన్నికలకు వెళ్తుండటం, పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే ఆయనే ముఖ్యమంత్రి అవుతారంటూ బీజేపీ ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో అనిల్ విజ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

పార్టీని ఇంతవరకూ ఏదీ కోరలేదు..

“ఈరోజు వరకూ నేను పార్టీ నుంచి ఏదీ కోరుకోలేదు. హర్యానా ప్రజలు నన్ను కలుసుకునేందుకు వచ్చారు. అంబాలాలో కూడా ప్రజలు నా సీనియారిటీని ప్రస్తావించి మీరెందుకు ముఖ్యమంత్రి కాకూడదని అడిగారు. ప్రజల కోరిక, సీనియారిటీ ప్రాతిపదికగా ఈసారి నేను సీఎం పదవి ఇవ్వాలని అడుగుతాను” అని 71 ఏళ్ల అనిల్ విజ్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. తనను ముఖ్యమంత్రిని చేస్తారా లేదా అనేది పార్టీ నిర్ణయానికే వదిలిపెడతానని, తనను సీఎం చేస్తే మాత్రం హర్యానా ముఖచిత్రంలో మార్పులు తీసుకువస్తానని చెప్పారు.

## రాహుల్‌పై కేంద్ర మంత్రి టెర్రరిస్టు వ్యాఖ్యలు

రివార్డంటూ ఏదైనా ఉంటే ఆ వ్యక్తి రాహుల్ గాంధీయేనని తన అభిప్రాయమని చెప్పారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని బిట్టూ విడిచిపెట్టి బీజేపీలో చేరారు.

కాంగ్రెస్ ఫైర్..

రాహుల్ గాంధీని నెంబర్ వన్ టెర్రరిస్టుతో పోలుస్తూ కేంద్ర మంత్రి బిట్టూ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఇలాంటి వ్యక్తులను చూస్తే జాలి కలుగుతుందని, కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు రాహుల్‌గాంధీపై ప్రశంసలు కురిపించి, ఇప్పుడు బీజేపీలో చేరడంతో ఆ పార్టీకి విధేయుత చాటుకుంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత సందీప్ దీక్షిత్ ఆక్షేపణ తెలిపారు.

రాహుల్ ఏమన్నారు?

వర్జీనియాలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో సిక్కుల గురించి రాహుల్ మాట్లాడుతూ “సిక్కులు తలపాగా ధరించడానికి అనుమతిస్తారా లేదా అనే దానిపై భారత్‌లో పోరాటం జరుగుతోంది. సిక్కులు కడాను ధరించి, గురుద్వారాలను సందర్శించడానికి అనుమతిస్తారా? ఇది సిక్కులకు మాత్రమే కాదు. అన్ని మతాలకు సంబంధించినది” అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఢిల్లీలోని రాహుల్ ఇంటిముందు ఆందోళన సైతం చేపట్టింది.

## అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడో హింట్ ఇచ్చిన సీఎం

మాట్లాడుతూ, రాబోయే 8-10 రోజుల్లో బీజేపీ, భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల పంపకాలు ఖరారవుతాయని చెప్పారు.రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం బీజేపీ 150 నుంచి 160 సీట్లలో పోటీ చేయనుంది. అదే జరిగితే ఎన్‌సీపీ, శివసేనకు 128-138 సీట్లు దక్కుతాయి. కాగా, తమ ప్రభుత్వానికి మహిళల మద్దతు పుష్కలంగా ఉందని షిండే తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల మధ్య సమతుల్యతను తమ ప్రభుత్వం పాటిస్తున్నట్టు చెప్పారు. స్కిల్డ్ ట్రైనింగ్ ప్రోగ్రాం కింద 1.5 లక్షల మంది యువకుల ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామని, వీరికి రూ.6,000 నుంచి రూ.10,000 స్టయిఫండ్ వస్తుందని చెప్పారు.

## సీఎం కావాలనే డ్రీమ్ ఎప్పుడూ లేదు

ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పీఠాన్ని తానెప్పుడూ ఆశించలేదన్నారు. ఇప్పుడు కూడా ఆశించడం లేదన్నారు. ఆ మాటకు తాను కట్టుబడి ఉంటానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో థాకరే వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

షిండేపై విసుర్లు

శివసేన చీలక వర్గానికి సారథ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను పరోక్షంగా ఉద్ధవ్ ప్రస్తావిస్తూ, ఎవరినైతే తాను కుటుంబ సభ్యులనుకున్నానో వారే తనను వంచించారని అన్నారు. శివసేన అనే తల్లి గర్భం నుంచి వచ్చిన వారే ఆ తల్లినే వంచించారని, ఇక ప్రజలను వంచించడం వారికి లెక్కకాదని అన్నారు.

## ఖైరతాబాద్ ఐమాక్స్ మార్గంలో తొక్కిసలాట

మార్గంలో తొక్కిసలాట వాతావరణం కనిపిస్తోంది.క్యూలైన్లలో భక్తులు ఊపిరాడక ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. క్యూలైన్లలో వృద్ధులు సొమ్మసిల్లి పడిపోతున్నారు. ఇక బారికేడ్లు తొలగించడంతో భక్తులను అదుపు చేయడం పోలీసులకు ఇబ్బందికరంగా మారింది. ఈ అర్ధరాత్రి వరకే మహాగణపతి దర్శనానికి సమయం ఉండడంతో లక్షలాదిగా భక్తులు తరలి వస్తున్నారు. పరిస్థితి శృతిమించడంతో భక్తులెవరు ఖైరతాబాద్‌కు రావద్దు అంటూ ఉత్సవ సమితి విజ్ఞప్తి చేసింది.

## మాట తప్పిన సన్నాసివి నువ్వు కాదా?

బోనస్ ఇస్తా అన్నారు. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటున్నారు. రెండు లక్షల పైగా రుణం ఉన్న రైతులు మేము చెప్పినప్పుడు కట్టాలని వ్యవసాయ మంత్రి చెబుతున్నారు. వ్యవసాయ మంత్రిది ఒక మాట సీఎం రేవంత్ ఒక మాట. నీ గుండెల్లో నిద్రపోతున్న మిగతా రుణమాఫీ చేసే వరకు నీ గుండెల్లో నిద్ర పోతా. ఫోర్త్ సిటీ డ్రామాలు ఆపండి. కేసీఆర్ ఫార్మాసిటీ కోసం 12 వేల కోట్ల ఎకరాలు సేకరించి పెట్టారు. దాన్ని ఫార్మా సిటీ చేయకుండా ఫోర్త్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ చేయాలనుకుంటున్నారు. అధికారంలోకి వస్తే రైతులు భూములు రైతులకు ఇస్తాం అన్నారు. ఇవ్వండి. కాంగ్రెస్‌కు రెండోసారి గెలిచే సీన్ లేదు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఏపాటి వచ్చిందో ప్రజలకు తెలుసు. కౌశిక్ రెడ్డిపై నేనే దాడి చేపించానని రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారు. మనోళ్లే వాళ్ల ఇంటికి వెళ్లారు అన్నారు. ఇప్పుడు గాంధీ ఎవరి వాడు చెప్పండి” అని హరీశ్ రావు అన్నారు.


రింగ్ రోడ్డు 2022లో మంజూరైంది..

రీజనల్ రింగ్ రోడ్డు 2022లోనే మంజూరు అయ్యిందని హరీశ్ రావు అన్నారు. “ మేము మంజూరు చేపించిన దాన్ని కూడా తానే చేపించినట్టు అబద్ధం చెప్పారు. ఈ ఒక్కరోజే రేవంత్ రెడ్డి పది అబద్ధాల మాట్లాడారు. టీచర్ ట్రాన్స్‌ఫర్స్ 18 ఏళ్ల క్రితం జరిగాయని అబద్ధం చెప్పారు. రేవంత్ ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలి. సభ్యతతో ఉండాలి” అని మాజీ మంత్రి అన్నారు.

## గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం

వెల్లడించారు. కృష్ణ బాబు అనే వ్యక్తికి చిన్నప్పటి నుంచీ దొంగతనాలు చేయడం అలవాటుగా మారిందని అన్నారు.ఆయనపై కేవలం పీఎం పాలెం పోలీసు స్టేషన్‌లో 10 కేసులకు పైగా ఉన్నాయని చెప్పారు. కొద్ది రోజులు క్రితం ఒక కేసులో అరెస్ట్ కూడా అయ్యారని అన్నారు. అతనికి జైల్లో రాంబాబు అనే వ్యక్తి పరిచయం అయ్యాడని తెలిపారు. బయటకు వచ్చాక రాంబాబుతో 2 కేజీల గంజాయి అమ్మమని కృష్ణ బాబుకు సుపారీ ఇచ్చాడని అన్నారు. కృష్ణ బాబు అదుపులోకి తీసుకున్నపుడు 5 మొబైల్ ఫోన్లు, 3 బైక్‌లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం విశాఖలో పోలీస్ సిబ్బంది కొరత ఉందని చెప్పారు. స్థానిక హాస్టల్ సేఫ్టీలపై కూడా నిఘా పెడుతున్నామని తెలిపారు. స్కూల్స్, కళాశాలల్లో గంజాయిపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. మత్తు పదార్థాలపై యువతకు అవగాహన తప్పనిసరిగా కల్పించాల్సిన అవసరం ఉందని ఏసీపీ సీ.హెచ్ పెంటారావు పేర్కొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సన్మార్గంలో నడపడానికి ఆవిర్భవించిన మతం ఇస్లాం

## -శంకరాచార్య

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 16 మిలాద్ - ఉన్-నబీ సందర్భంగా ....ముహమ్మద్ ప్రవక్త జీవితంపై శంకరాచార్య పుస్తకం మానవత్వానికి పెద్ద పీట వేసి మానవాళిని సన్మార్గంలో నడపడానికి ఆవిర్భవించిన మతం ఇస్లాం. అయితే ఈ మత ఆవిర్భావం, వ్యాప్తి ఎన్నో సవాళ్లు, ఆటంకాలను ఎదుర్కొన్నది. కానీ ఇస్లాం ప్రవక్త మహమ్మద్(సఅసమ్) మొక్కవోని దీక్ష, సహనం వల్ల అది విశ్వవ్యాప్తమై మానవులకు సుఖ శాంతులను ప్రసాదించింది. మక్కాలో ఇస్లాం వ్యాప్తిని అడ్డుకోవడానికి ఖురైషులు చేసిన దౌర్జన్యాలను మహమ్మద్(సఅసమ్) ధైర్యంగా, సహనంతో, దయతో ఎదుర్కొన్న తీరు తెలుసుకొంటే మనకు ఆశ్చర్యం కలుగుతుంది. ఆయన శత్రువులను సైతం దయతో మన్నించి సంస్కరించిన తీరు నేరగాళ్ల సంస్కరణకు మార్గదర్శకంగా నిలుస్తుంది. తాను చేసిన ప్రబోధనలను ఆయన ఆచరించి చూపిన తీరు మన జీవితాలకు మార్గదర్శకత్వం వహిస్తుంది. 'పేదవాడైనా భిక్షాటన చేయకుండా స్వాభిమానంతో జీవించేవారిని అల్లాహ్ ప్రేమిస్తాడు'బీ 'పెద్దలను గౌరవించనివాడు, పిల్లల పట్ల వాత్సల్యంతో మెలగనివాడు ముస్లిం కాడు'బీ 'చాడీలు చెప్పేవాడు స్వర్గంలో ప్రవేశించలేడు'బీ 'దారిలో అడ్డంగా పడి ఉన్న వస్తువును తొలగించడం కూడా సత్కార్యమే'.. లాంటి ఆణిముత్యాల్లాంటి ఆయన బోధనలు మనలో ఆత్మ విశ్వాసాన్ని, నైతిక నిష్ఠను పెంచుతాయి. ఇస్లాం ఆవిర్భావం, వ్యాప్తిబీ మహమ్మద్(సఅసమ్) జీవనం, ఆయన బోధనలకు సంబంధించిన మరెన్నో తెలుసుకోదగిన విషయాలను ఈ పుస్తకం వివరిస్తుంది.

పుస్తకం పేరు : మహమ్మద్ ప్రవక్త (సఅసమ్) చూపిన జీవని, ప్రబోధనలు

రచన : స్వామి లక్ష్మీ శంకరాచార్య, అనువాదం : పద్మావతి.పి.


ప్రచురణ : తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్టు

పేజీలు : 32, వెల : ఉచితం, ప్రతులకు : 040-45723000 సంప్రదించండి.

సమీక్ష : ముహమ్మద్ ముజాహిద్, 9640622076

# మహిళ కడుపులో మూడు కేజీలు ఒవేరియన్ సిస్ట్ గడ్డ తొలగింపు

## - డాక్టర్ పలిమెల దివ్య (ఎం ఎస్‌ఓ బి జి గైనకాలజిస్ట్) కు పలువురి అభినందన




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం నగరంలోని మెట్రో హాస్పిటల్ లో... గత కొన్ని నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతున్న సుధ అనే పేషెంట్ కు హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పలిమెల దివ్య గైనకాలజిస్ట్ సకాలంలో స్పందించి శస్త్ర చికిత్స ద్వారా ఎంతో శ్రమించి మూడు కేజీల ఒవేరియన్ సిస్ట్ ను తొలగించారు. ఈ సందర్భంగా హాస్పటల్ వైద్యులు డాక్టర్ పలిమెల దివ్య మాట్లాడుతూ సుధ అనే మహిళ పేషంట్ గత కొన్ని నెలలుగా తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్నానని తమ హాస్పిటల్ ను సంప్రదించారని, దీంతో మేము స్కాన్ టెస్టులు నిర్వహించి ఆమెకు కడుపులో ఒవేరియన్ సిస్ట్ ను ఉందని గుర్తించి, శస్త్ర చికిత్స ద్వారా దాన్ని తొలగించామని, సుమారు మూడు కేజీల తేలిందని పేర్కొన్నారు. తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్న మహిళకు తమ నైపుణ్యంతో శస్త్ర చికిత్సను చేసి తొలగించిన డాక్టర్ పలిమెల దివ్య గైనకాలజిస్ట్ ని పలువురు అభినందించారు.

# ప్రతీ ఇంటికి పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద సాయం

## -బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటిది





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తిరుమలాయపాలెం మండలంలో వరద ముంపునకు గురైన ప్రతి ఇంటికీ వరదసాయం బాధిత కుటుంబాలకు తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి జూపేడ బంధం పల్లి తిప్పారెడ్డిగూడెం రాకాసి తండా గ్రామంలో 5000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు నిత్యావసరాల కిట్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా శివరామకృష్ణ రామసహాయం నరేష్ రెడ్డి వరద ముంపునకు నష్టపోయిన ప్రతీ కుటుంబాని ప్రభుత్వ సాయంతో పాటు మంత్రి పొంగులేటి సాయం కూడా బాధిత కుటుంబాలకు ఆదుకుంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మద్దులపల్లి రైతు మార్కెట్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి ఉన్నం రాజశేఖర్ తాటికొండ కిరణ్ మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీను మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్ కొప్పుల అశోక్ పోట్ల కిరణ్ సిరిగిరి ఉపేందర్ జడల నగేష్ వెన్నాం సుధాకర్ రెడ్డి మిరియాల విక్రమ్ రెడ్డి యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతీ పూజ

## -సరస్వతి దేవి ఆశీస్సులు కోసం చిన్నారుల ప్రత్యేక పూజలు





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ఆదివారం బ్యాంక్ కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో చిన్నారులకు సరస్వతీ పూజ సాంప్రదాయసిద్ధంగా నిర్వహించారు. గణేష్ మండపంలో అర్చకులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించి సరస్వతీమాతకు, గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు 150 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి వేదమంత్రాలతో సాంప్రదాయకరంగా పూజలతో చిన్నారులకు దీవెనలు అందించారు. ఈ అక్షరాభ్యాస క్రతువుకు కావలసిన పూజా సామాగ్రిని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అందజేశారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ , మహిళా భక్తులు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తున్నాయని ప్రజల్లో ఐక్యతను సహకార గుణాన్ని , సమిష్టి భావనను వెల్లివిరిసేలా ప్రతిబింబిస్తున్నాయన్నారు. పూజ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ మోతరపు సుధాకర్,భాస్కర రావు,సతీష్,మధు ,నవీన్ ,ప్రసాద్,విజయకుమారి ,తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తోటి స్నేహితులు



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మోజెర్ల-మద్దిగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుకున్న 2004 బ్యాచ్ కి చెందిన చంద్రాయుడు ఆకస్మికంగా మరణించడం జరిగింది. తమతోపాటు కలిసి పదవ తరగతి చదివిన తోటి స్నేహితుడు ఆకస్మికంగా మృతి చెందడంతో స్నేహితులందరు చలించి పోయారు. తమ మధ్య స్నేహితుడు లేకపోయినా మానవత్వ దృక్పథంతో స్నేహితుని కుటుంబానికి స్నేహితులందరూ అండగా నిలిచారు. 2004 బ్యాచ్ కు చెందిన స్నేహితులందరూ కలిసి చంద్రాయుడు కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. స్నేహితుని కుటుంబానికి భవిష్యత్తులో అండగా నిలుస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో 2004 బ్యాచ్ విద్యార్థులు, స్నేహితుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కాల్వ పునరుద్ధరణ పనుల్లో వేగం పెంచాలి

## - 24 గంటల పాటు పనులు జరగాలి

## - తెలంగాణ రెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక పునరుద్ధరణ పనులలో వేగం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం మంత్రి పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం హట్యాతండా వద్ద పాలేరు ఎడమ కాల్వ గండి ప్రదేశంలో జరుగుతున్న పునరుద్ధరణ పనుల తీరును పరిశీలించారు. పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక వివరాలు, తాత్కాలికంగా చేపడుతున్న పనులు, శాశ్వత పునరుద్ధరణ పనులు, మొదలగు పనుల వాటిపై అధికారులతో మాట్లాడి, ప్రస్తుతం రైతులకు సాగునీరు అందించడానికి చేపట్టిన పనులలో వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి సూచించారు. గండి పూడిక పనులు 24 గంటల పాటు జరగాలని, అవసరమైన మేర అదనపు యంత్రాలు, షిఫ్టులవారీగా కార్మికులు పనిచేసేందుకు ఏర్పాట్లు చేయాలని, కాల్వ తవ్వకం, లైనింగ్ పనులు సమాంతరంగా జరగాలని మంత్రి అధికారులను ఆదేశించారు. హో మంత్రి పర్యటన సందర్భంగా ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, ఎస్ఇ నర్సింగ రావు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన ఆర్జేసి కృష్ణ



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :వరద బాదితుల కు అమెరికా కు చెందిన ఆప్టా సంస్థ ఆర్జేసి కృష్ణ ఆధ్వర్యం లో సమకూర్చిన 300 మందికి నిత్యావసర వస్తువులు, కూరగాయలనుఆదివారం కృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోఎన్నడూలేని విధంగా ఇటీవల వరదలు వచ్చాయని, దీనివల్ల అనేక మంది ప్రజలు సర్వస్వం కోల్పోయారని తెలిపారు. వీరికి అండగా నిలిచేందుకే నిత్యావసర వస్తువులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అమెరికా లో ఉంటున్న తెలుగు వారు ఆప్టా సంస్థ గా ఏర్పడి సహాయం చేయడం అభినందనీయం అన్నారు. ఆప్టా సంస్థ ప్రెసిడెంట్ ముద్రగడ త్రినాథ్, గ్లోబల్ ఆపరేషన్స్ బాధ్యులు వుల్లి మధు, గుండాల కార్తీక్ లకు ఖమ్మం ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు,కనకం భద్రయ్య, మాటేటి నాగేశ్వర రావు,కన్నం ప్రసన్న కృష్ణ, ఎం. వెంకటేశ్వరరావు ,గుండాల అప్పారావు ,గుండాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవ కమిటీలకు విరాళాలు అందజేసిన తీగల కరుణాకర్ రావు




తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్: మండలం లోని ఓబులాపూర్, మగ్దుమ్ తండా గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వివిధ మండపాల్లో ఏర్పాటు చేసిన గణపతులను ఆదివారం పిఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు దర్శించుకొని ఆయా ఉత్సవ కమిటీల సభ్యులకు విరాళాలు అందజేసారు. ఓబులాపూర్ గ్రామంలో 5గణేష్ ఉత్సవ కమిటీలకు రూ,13,000, మగ్దుమ్ తండాలో 3కమిటీలకు రూ,7,000 విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, పార్టీ శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఉత్సవ కమిటీలు కరుణాకర్ రావును శాలువాలతో సన్మానించారు.

# సినిమా న్యూస్



# రకుల్ ప్రీత్ సింగ్ బోరున ఏడ్చేసిన రోజు అది!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, రకుల్ ప్రీత్ సింగ్ జంటగా నటించిన %-%బ్రూస్ లీ%-% చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయిన సంగతి తెలిసిందే. శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సినిమా తొలి షోతోనే ఫ్లాప్ చిత్రంగా టాక్ తెచ్చుకుంది. అయితే ఈ ఫ్లాప్ సినిమా కోసం ఓ హిట్ సినిమాని వదులుకున్నట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో రకుల్ ప్రీత్ సింగ్ ఓపెన్ అయింది. %-%నా జీవితంలో ఓ కష్టతమైన దశ ఇది. ధోనీ సినిమాకి హీరోయిన్ గా ఎంపికయ్యా.దీనికి సంబంధించి స్క్రిప్ట్ రీడింగ్ పనులు కూడా పూర్తి చేసా. కానీ అప్పటికే రామ్ చరణ్ తో బ్రూస్ లీ సినిమా చేస్తున్నా. అప్పటికి ఇంకా రెండు పాటలు షూట్ చేయాల్సి ఉంది. దీంతో ఆ తేదీల్ని అడ్జస్ట్ చేయలేక ధోనీ సినిమా వదులుకున్నాను. ఇంత గొప్ప సినిమా చేజారిపోతుందని అప్పట్లో ఎంతో బాధ పడ్డా. ఇంట్లో కూర్చుని రోజాంతా ఏడ్చేసాను. ఆ తర్వాత మంచి సినిమా వదులకుని తప్పు చేసానా? అని నాలో నేను చాలా బాధపడ్డాను. మంచి అవకాశాలు అస్తమాను రావు. వాటిని వచ్చినప్పుడు ఏదోలా చేసే ప్రయత్నం చేయాలి. అలాంటి ప్రయత్నం చేయకపోవడం అన్నది నా తప్పే%-% అని అంది. బాలీవుడ్ లో రిలీజ్ అయిన %-%ధోనీ%-% ది అన్ టోల్డ్ స్టోరీ ఎలాంటి విజయం సాధించిందో తెలిసిందే. పాన్ ఇండియాలో ఆ సినిమా మంచి వసూళ్లను సాధించింది. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన గొప్ప ఎమోషనల్ స్టోరీ చిత్రమది. ఆ సినిమా తర్వాత క్రికెట్ నేపత్యంలో మరిన్ని చిత్రాలు చేసే ప్రయత్నాలు జరిగాయి. కానీ ధోనీ కథ కనెక్ట్ అయినట్లు సచిన్ టెండూల్కర్ బయోపిక్ కూడా కనెక్ట్ అవ్వలేదు. అయితే అది కథ లోపం కాదు. ఎమోషన్ క్యారీ చేయడంలో దర్శకులు విఫలమవ్వడంతోనే చాలా బయోపిక్ లు ఫెయిల్ అవుతున్నాయి.

# మాలీవుడ్ మిస్టరీ థ్రిల్లర్.. మరో 'దృశ్యం' కానుందా?




మాలీవుడ్ సినీ ఇండస్ట్రీకి ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. కంటెంట్ తో మ్యాజిక్ చేస్తూ.. మంచి హిట్స్ అందుకుంటూ దూసుకెళ్తోంది. ఏడాది పొడవునా సక్సెస్ లు అందుకుంటూ అదరగొడుతోంది. హైయెస్ట్ సక్సెస్ రేట్ ను సొంతం చేసుకుని సత్తా చాటుతోంది. మలయాళం మూవీ అంటే చాలు.. మినిమమ్ హిట్ అనేలా ముద్ర వేసుకుంది. ఇప్పటికే ఎన్నో మాలీవుడ్ సినిమాలు మిగతా భాషల్లోకి డబ్, రీమేక్ అయ్యి విజయాలు సాధించాయి. ఇప్పుడు అదే కోవలోకి మరో మూవీ వెళ్లేలా కనిపిస్తోంది. అదే కిష్కింధ కాండం. ఆసిఫ్ అలీ, అపర్ణ బాలమురళి, విజయ్ రాఘవన్ కీలక పాత్రల్లో నటించిన ఆ సినిమాకు దింజిత్ అయ్యథాన్ దర్శకత్వం వహించారు. ఓనం ఫెస్టివల్ స్పెషల్ గా సెప్టెంబర్ 12వ విడుదలైన ఆ మూవీ.. ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది. గుడ్ విల్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై జాబి జార్జి నిర్మించిన ఆ సినిమా.. మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. సినీ ప్రియులతోపాటు విమర్శకుల నుంచి కిష్కింధ కాండం ప్రశంసలు అందుకుంటోంది. కాన్సెప్ట్ అండ్ టేకింగ్ అదిరిపోయిందని కొనియాడుతున్నారు. బెస్ట్ మాలీవుడ్ మూవీస్ లో ఇదొకటిగా వర్ణిస్తున్నారు. లీడ్ రోల్స్ పోషించిన ఆసిఫ్, అపర్ణ, విజయ్ యాక్టింగ్ బాగుందని చెబుతున్నారు. ఇంటెలిజెంట్ మిస్టరీ థ్రిల్లర్ మూవీ అని అంటున్నారు. 2024లో బిగ్గెస్ట్ సర్ప్రైజ్ సినిమా అని.. తండ్రి కొడుకుల డ్రామా సూపర్ అని చెబుతున్నారు. కల్లెపతి రిజర్వ్ ఫారెస్ట్ నేపథ్యంలో సాగే సినిమాలో అల్జైమర్స్ తో బాధపడే ఓ తండ్రికి ట్రీట్మెంట్ చేయడానికి కొడుకు ప్రయత్నిస్తుంటాడు. వారి జీవితాల్లో ఇంటి కోడలుగా అపర్ణ ఎంట్రీ ఇస్తుంది. స్టార్టింగ్ లో నార్మల్ ఫ్యామిలీ మూవీగా అనిపించే సినిమా.. ఇంటర్వెల్ తో మలుపు తిరుగుతుంది. క్లైమాక్స్ లో పెద్ద షాక్ ఇచ్చి ఓ ప్రశ్నకు సమధానం ఇవ్వకుండా ముగించారు డైరెక్టర్. అలా మిస్టరీ థ్రిల్లర్ గా గ్రిప్పింగ్ స్టోరీతో సినిమా అందరినీ ఆకట్టుకుంటోంది. అయితే కిష్కింధ కాండం మూవీలో కథతోపాటు బహుల్ రమేష్ స్క్రీన్ ప్లే, సినిమాటోగ్రఫీ హైలెట్ గా నిలిచింది. ముజీబ్ మజీద్ మ్యూజిక్ కూడా బాగుంది. మంచి థ్రిల్లర్ గా అలరిస్తున్న కిష్కింధ కాండం.. బ్లాక్ బస్టర్ హిట్ దృశ్యం సినిమా రేంజ్ అందుకుంటుందని సినీ ప్రియులు అభిప్రాయపడుతున్నారు. ఆ మూవీ లాగే అన్ని ఇండియన్ లాంగ్వేజ్ లో రీమేక్ అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. మరి చూడాలి ఏం జరుగుతుందో?

# ఇక్కడ బాలయ్య...అక్కడ కరీనా?



నటసింహ బాలకృష్ణ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలకు తెలుగు చలన చిత్ర పరిశ్రమ ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇంతవరకూ ఏ నటుడకి ఇలాంటి గౌరవం దక్కలేదు. ఆ రకంగా బాలయ్య ఓ రికార్డు నమోదు చేసారు. బాల నటుడిగానే బాలయ్య ప్రయాణం మొదలు పెట్టడంతో ఇది సాధ్యమైంది. చిరంజీవి...నాగార్జున, వెంకటేష్ లాంటి బాలయ్య తరం హీరోలున్నా? వాళ్లెవ్వరూ బాల నటులు కాకపోవడంతో బాలయ్యకే అది సాధ్యమైంది. తాజాగా బాలీవుడ్ నటి కరీనా కపూర్ కూడా ఇలాంటి అరుదైన గౌరవం బాలీవుడ్ పరిశ్రమ నుంచి అందుకుంది. ఆమె ఇండస్ట్రీ వచ్చి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆమె పేరిట పరిశ్రమ చిత్సోత్సవాన్ని నిర్వహిస్తుంది. గతంలో ఈ ఘనత దిలీప్ కుమార్, అమితాబచ్చన్ లకు మాత్రమే దక్కింది. వాళ్లిద్దరు ఎంతో సీనియర్లు కావడంతో అప్పట్లో పరిశ్రమ తరుపున నిర్వహించారు. మళ్లీ ఇప్పుడు ఓ నటిగా కరీనా ఆగౌరవం అందుకుంటుంది. ఈ చిత్రోత్సవంలో భాగంగా పలు ప్రాంతాల్లో ఆమె నటించిన సినిమాల్ని ప్రదర్శిస్తారు. %-%రిఫ్యూజ్%-, -%కభీ ఖుషీ కభీ ఘమ్%-, -%3 ఇడియట్స్%-%, చమేలి, లాంటి తదిరత చిత్రాల్ని ప్రదర్శించనున్నారు. ఇంకా ఆమె జీవితంలో గొప్పగా మిగిలి పోయిన మరిన్ని చిత్రాల్ని స్పెషల్ స్క్రీనింగ్ చేస్తున్నారు. ఆరకంగా కరీనా కపూర్ పేరిట ఇది రికార్డు అని చెప్పాలి. కరీనా జనరేషన్ హీరోయిన్లు చాలా మంది ఉన్నారు. కానీ వాళ్లెవ్వరికీ దక్కని అరుదైన ఘతన బెబో సొంతం చేసుకుంటుంది. ఇటీవలే కరీనా నిర్మాతగా కూడా ప్రయాణం మొదలు పెట్టింది. %-%ది బకింగ్ హామ్ మర్డర్స్%-% చిత్రాన్ని నిర్మాత ఏక్తా కపూర్ తో కలిసి నిర్మిస్తుంది. ఇకపై కరీనా ఇతర భాగస్వాములతో కలిసి మరిన్ని సినిమాలు నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది.

# సైమా 2024 వేదికను షేక్ చేసిన హాట్ గాళ్స్




వ్వాటే డ్యామ్న్ నైట్ దిస్ ఈజ్! %వా××హూ% అవార్డ్స్ నైట్ పార్టీ అదిరిపోయింది. దక్షిణ భారత చలన చిత్ర పరిశ్రమలోని ఉత్తమ చిత్రాల నుంచి ప్రతిభను ప్రదర్శించడమే గాక.. పరిశ్రమలోని తారల అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్ను ఆవిష్కరించిన అరుదైన వేదికగా సైమా నిలిచింది. సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ వేడుకలు దుబాయ్ లో ఎప్పటిలాగే అంగరంగ వైభవంగా సాగాయి. తెలుగు,తమిళం, కన్నడ, మలయాళ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ఈ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్నారు. సౌతిండియన్ స్టార్లలో అందాల భామల క్యాట్ వాక్ మెరుపులు ఈ వేదిక వద్ద హైలైట్ గా నిలిచాయి. ముఖ్యంగా శ్రీయ శరణ్- పూజా హెగ్డే తమ అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్ బోల్డ్ అప్పియరెన్స్ తో హెడ్ టర్నర్స్ గా మారారు. కీర్తి సురేష్, మృణాళ్ ఠాకూర్, నేహా శెట్టి లాంటి నవతరం నాయికలు కూడా మతులు చెడే వేషధారణతో మైండ్ బ్లాక్ చేసారు. వేదిక వద్ద రకరకాల చీరలు, గౌనుల్లో తళుకుబెళుకులు ప్రదర్శించారు చాలా మంది. ఇక కథానాయికలతో పాటు మేల్ స్టార్స్ కూడీ ఈ వేదిక వద్ద కనిపించారు. నాని- దేవరకొండ గ్లింప్స్ తో పాటు, అల్లు అరవింద్ వంటి సీనియర్ లు రానా, విశ్వప్రసాద్ తదితరులు సైమా వేడుకల్లో ఆకర్షణీయమైన లుక్ లో కనిపించారు. తెలుగులో కీర్తి సురేష్ దసరాలో తన నటనకు గానూ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుంది. హాయ్ నాన్న చిత్రానికి గాను మృణాల్ ఠాకూర్ ఉత్తమ నటి (క్రిటిక్స్) అవార్డుతో సత్కరించారు. నటుడు-రాజకీయవేత్త డాక్టర్ శివ రాజ్‌కుమార్‌ను ఎక్సలెన్స్ ఇన్ సినిమా అవార్డుతో సత్కరించారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in